హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలసిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్‌రావు

హర్యానా గవర్నర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దుబ్బాక, అక్టోబర్ 4, ప్రభాతవార్త: అక్టోబర్ 6న నిర్వహించే అలైబలై కార్యక్రమం ఏర్పాటు గురించి హైదరాబాద్‌లో రాజ్ భవన్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ్యను దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడారు. నియోజకవర్గంలో సమస్యలను తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు సుంకొజి ప్రవీణ్ కుమార్, చింత సంతోష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

దుర్గామాతకు ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డిపత్యేక పూజలు

రామాయంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త :

పట్టణంలో మల్లికార్జున దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అమ్మవారి సన్నిదికి ఎమ్మెల్సీ చేరుకోగా మండప నిర్మాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని కమిటీ సభ్యులు ఊడెం దేవరాజు ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో జంబిమొక్క నాటారు. ఆయన వెంట పుట్టి అక్షయ్‌కుమార్, దామరచెర్వు సర్పంచ్ పడాల శివప్రసాద్‌రావు, జైపాల్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రాజు, కిషోర్, బాల్‌రెడ్డి, శివకుమార్, శ్రావణ్, శ్రీనివాస్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పట్టణంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు డి.జి. శ్రీనివాస్ శర్మ ఇంట్లో తేనేటి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర, జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు మంగళవారం విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించడమే విజయ దశమి ప్రత్యేకత అన్నారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో దసరాను మించిన పండుగ లేదని..దసరా పండుగలో మన సంప్రదాయం, సంస్కృతితో పాటు ఆత్మీయత ఉన్నదని తెలిపారు. దసరా పర్వదినాన్ని ప్రజలంతా సుఖ:సంతోషాలతో జరుపుకోవాలని ఆకాక్షించారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే అత్యంత వేగంగా పురోగతి సాధిస్తుందాన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం అన్నింటా మరిన్ని విజయాలు సాధించాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. దసరా పండుగ రాష్ట్రంలో, జిల్లాలో ప్రజలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు చింత ప్రభాకర్...

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: దసరా పండగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చేనేత కార్పోరేషన్ చైర్మన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు. ప్రజలందరికి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోదర బావంతో ప్రజలు పండగను జరుపుకోవాలని పిలపునిచ్చారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 4, ప్రభాతవార్త:

విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా దసరా వేడుకలు జరుపుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయదశమితో ప్రతి ఒక్కరూ చేపట్టిన పనులు విజయవంతమై, అందరికీ శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ విజయదశమి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. అన్ని రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలపడానికి అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.

నియోజకవర్గం ప్రజలకు దసరా శుభాకాంక్షలు: ఎంపి

దుబ్బాక, అక్టోబర్ 4, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు దసరా పండగా శుభాకాంక్షలు సిద్దిపేట జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా ప్రత్యేక విశిష్టత అన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు అధికంగా పండాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉంటున్నారన్నారు. నియోజకవర్గంలోని అందరికి విజయ దశమి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ

కొల్చారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు సోదరీ సోదరీమణులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కొల్చారం జెడ్పిటీసీ సభ్యురాలు ముత్యంగారి మేఘమాలసంతోష్‌కుమార్ లు అన్నారు. మంగళవారం నాడు వరు మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని విజయదశమి సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరు తాము చేసే పనులు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఆ చల్లని తల్లి దుర్గమ్మ దయ అందరికీ ఉండాలని కోరుకున్నారు.

విద్యాసరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

శ్రీవిద్యాసరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి హరీశ్‌రావు

వర్గల్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): శ్రీవిద్యాసరస్వతి అమ్మవారిని మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావుకు ఆలయ నిర్వాహకులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తాజా మాజీ అధ్యక్షుడు నాగరాజు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోషవెంకటేష్ తదితరులు ఉన్నారు.

బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి, చైర్మన్ పాండురంగారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:

సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండగను విశ్వవ్యాప్తంచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

రూ. 100 కోట్లతో ఆధ్యాత్మిక క్షేత్రంగా ఏడుపాయల

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనీల్‌కుమార్

పాపన్నపేట, అగస్టు 4, ప్రభాతవార్త:

రూ. 100 కోట్లతో ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా ఏడుపాయల విరాజిల్లుతున్నదని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనీల్‌కుమార్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి చేరుకోగా అలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలోని మూలవిరాట్, గోకుల్ షెడ్‌లోని ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లిబాలాగౌడ్, ఇఒ సార శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఆలయంలో కొనసాగుతున్న దుకాణ సముదాయాల నిర్మాణపనులను, గిరి ప్రదక్షిణ కోసం ప్రణాళిక, భక్తుల దర్శనం భవనం, కాటేజీల, త్రాగునీటి సౌకర్యం, వసతి గృహాలు, రహదారుల నిర్మాణాల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్, దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రణాళిక ప్రతిపాదనలు సిద్దం చేసి పంపాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఈ మల్లికార్జున్‌కు సూచించారు. స్థపతి, ఆర్కిటెక్, ఈఈలు ఆలయానికి చేరుకుని మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా కార్యరూపం దాల్చనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్, డిఈ ఓం ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రంగారావు, పాలక మండలి చైర్మన్ బాల గౌడ్, ధర్మకర్తలు వెంకటేశం, బాగారెడ్డి,యాదయ్య, మనోహర్, సాయిలు, పెంటయ్య, శ్రీనివాస్‌రావు, మాజీ పాలకమండలి సభ్యులు గౌరీశంకర్, చిట్యాల యాదయ్య, ఎక్స్ అఫిషియో సభ్యులు రావకోటి శంకర్‌శర్మ, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మహేష్, రవి ఉన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ఏడుపాలయ వనదుర్గా భవాని ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కొల్చారం జడ్పీటిసి మేఘమాల సంతోష్, టిఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షులు సంతోష్, డైరెక్టర్లు యాదగౌడ్, బాగారెడ్డి, మాజీ ఆలయ డైరెక్టర్లు గౌరీ శంకర్, యాదయ్య, ఎంపిటిసి సభ్యులు సిద్ధి రాముల, కౌడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గజిని తదితరులు ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

ఏడుపాయల వనదుర్గ భవాని మాతను విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఆలయాన్ని దర్శించుకున్నారు. నవీన్‌మిట్టల్ దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకాగా ప్రధాన ఆలయంలో, గోకుల్ షెడ్‌లో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఒ సార శ్రీనివాస్‌లు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

దుర్గమ్మకు హారతి ఇస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్

దుర్గామాతను దర్శించుకుంటున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వనదుర్గమ్మకు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

మహిషాసురమర్దిని అవతారంలో విద్యాసరస్వతి అమ్మవారు

మహిషాసురమర్దిని అవతారంలో శ్రీవిద్యాసరస్వతి అమ్మవారు, అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

వర్గల్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు నిర్వహించిన అష్టోత్తర శత కలశాభిషేకం భక్తులను కనువిందు చేసింది. ఈ సందర్భంగా వేద విద్యార్థులు, ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రాలు, భక్తుల నృత్యాలు, భజనలు ఆధ్యాత్మికతను స్ఫురింపజేసింది. పండితుల మంత్రోశ్చరణల మధ్య గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం నిర్వహించి 108 కలశాలు, శంకువులను ప్రతిష్టింపజేసి శాస్త్రోక్తంగా కలశ పూజలు నిర్వ హించారు. అనంతరం సిద్ధాంతి చంద్రశేఖరశర్మ నేతృత్వంలో గర్భగుడిలోని శ్రీవిద్యాసరస్వతి అమ్మ వారికి మహాకలశాభిషేకం చేశారు. ఈ ఘట్టం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

దేవి శరన్నవరాత్రుల పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామచంద్రాపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:

రాచమంద్రాపురం డివిజన్ పరిధిలోని టీఎస్ఆర్టీసీ బీహెచ్ఈఎల్ డిపోలో దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఆర్టీసీ కార్మికులందరికి ఎమ్మెల్యే విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

దేశానికి కెసిఆర్ నాయకత్వం అవసరం : ఎమ్మెల్యే

హుస్నాబాద్, అక్టోబర్ 3,ప్రభాతవార్త : దేశానికి సిఎం కేసీఆర్ నాయకత్వం అవసరం ఉందని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటనపై మంగళవారం ఆయన స్పందించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర సిఎం కేసీఆర్ రైతుబంధు, బీమాతో పాటు 24 గంటల ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుచేయడంతో పాటు మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చి కంపెనీలు పెరిగి యువతకు ఉద్యోగాలు పెరిగాయని గుర్తుచేశారు.అంతే కాకుండా పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్య క్రమాల ద్వార పలెల్లో, పట్టణాల్లో పచ్చదనం, పారిశుధ్యం పెరిగిం దన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుర పరచాలనే కేసీఆర్ జాతీయ పార్టీ స్థాపన ముందడుగు వేశారన్నారు.

దసరా శుభాకాంక్షలు : సర్పంచ్

కంది, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ బుగ్గన్న గారి విమల వీరేశం, టిఆర్ఎస్ యూత్ నాయకులు మల్లికార్జున్‌లు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సర్పంచ్ విమల విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలందరూ పండగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని, ప్రశాంత వాతావరణంలో దసరా పండగను జరుపుకోవాలని వారు సూచించారు.

హుస్నాబాద్ అభివృద్ధికి రూ. రెండు కోట్లు మంజూరు

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త :

హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికోసం రూ. రెండు కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తెలిపారు. హుస్నాబాద్ పట్టణానికి స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో హుస్నాబాద్ పట్టణం బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్ రెండవ స్థానంలో నిలిచిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కేటీఆర్ హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ పాలకవర్గం, కమిషనర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో మున్సిపాలిటీని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకుంటూ పట్టణాన్ని ఆదర్శ వంతంగా చేసుకోగలిగామన్నారు.

అవార్డు అందిస్తున్న మంత్రి కేటీఆర్

హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నగదు అందించలేదని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తే మరింత అభివృద్ధి చేస్తామని అనడంతోనే స్పందించిన మంత్రి కేటీఆర్ వెంటనే రెండు కోట్లు ప్రకటించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాజమల్లయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సిద్దిపేటలో దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట జిల్లాలో దసరా ఉత్సవాలను భారీగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేశారు. దసరా సందర్భంగా జిల్లాలో రావణ దహనానికి తగు ఏర్పాట్లను చేశారు. జిల్లాలోని అయా హనుమాన్ దేవాలయాల వద్ద దసరా పండుగ సందర్భంగా పకడ్బంధీ ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలోని 2వ వార్డు నర్సాపూర్‌లో, రంగధాంపల్లి, రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలోని హనుమాన్ దేవాలయాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. అలాగే రంగధాంపల్లి చౌరస్తావద్ద దసరా ఉత్సవాలల్లో భాగంగా రావణ దహనాన్ని ఏర్పాట్లు చేశారు. అయా దేవాలయ వద్ద లైటింగ్, తాగునీటి సౌకర్యాలతో పాటు వైద్య శిబిరాలు, పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. దసరా ఏర్పాట్లను మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏసీపీ చల్లా దేవరెడ్డిలు మంగళవారం పరిశీలించారు. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బంధీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయిని చ ంద్రం, సద్ది నాగరాజురెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, టిఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, బింగి రాజేశం, నాగరాజు తదితరులు ఉన్నారు.

వార్తకు స్పందన

ప్రమాదకర గుంతలో మట్టిపోశారు..

టేక్మాల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:

రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలో మట్టీ పోసిన దృశ్యం

రోడ్డుపై ఉన్న ప్రమాదకర గుంతను పూడ్చండి సారూ శీర్షికతో ప్రచురించిన వార్త కథనానికి తంప్లూర్ గ్రామ సర్పంచ్ సంగయ్యన స్పందించారు. టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ మీదుగా బురుగుపల్లి వెళ్లే రహదారిలో వంతెన వద్ద పెద్ద గుంత ఏర్పడి వాహనా చోదకులను తీవ్ర ఇబ్బందులకు గురవౌతున్న విషయాన్ని వార్త దినపత్రికలో చూసి ఆగుంతలో మట్టీ పోసి డోజర్‌తో లేవల్ చేశారు. పండగల వేళ ఏలాంటి ప్రమాదలు జరగకుండా ప్రమాదకర గుంతలో మట్టీ పోయడం పట్ల వాహనచోదకులు, ఇరు గ్రామాల ప్రజలు ఆనంధం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం నుండి సమస్య అలాగే ఉందని వార్త కథనంతో పరిష్కారంనకావడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిషాసుర మర్ధినిగా నల్లపోచమ్మ

మనూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలంలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన మంగళవారం అమ్మవారిని మహిషాసుర మర్ధినిగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి,సిద్దుస్వామి, శేఖర్‌స్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కోటీ 85 లక్షలతో సిసి రోడ్లకు శ్రీకారం

-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

సంగారెడ్డి, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండలంలోని ఆయా ఆయా గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 1 కోటి 85 లక్షలతో సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించి ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను, కార్డులను పంపిణి చేశారు. ఝరాసంగంతో పాటు మండలంలోని నర్సాపూర్, కొల్లూర్, గంగాపూర్, మేదపల్లి, ఈదులపల్లి, దేవరంపల్లి, ప్యాలవరం, గినియార్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఆయా కార్యక్రమాల్లో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింలు, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాస్ రావు, కేతకి ఆలయ కమిటి చైర్మన్ వెంకటేశం, ప్రజాప్రతినిధులు, నాయకులు ఫక్రుపటేల్, కృష్ణ, శశిరేఖ శ్రీనివాస్‌రెడ్డి, సంజీవమ్మ, సావిత్రి, బస్వరాజ్‌పాటిల్, శివరాజపాటిల్, పరమేశ్వర్, శశికళ శ్యాం, విజేందర్ రెడ్డి, రజినీ ప్రయి, సంతోష్‌పాటిల్, లక్ష్మి రాజు, బస్వరాజ్, సంగన్న పాటిల్, వెంకట్‌రెడ్డి, ఏజాజ్‌బాబ, ధర్మారెడ్డి, లక్ష్మయ్య, రాజ్‌కుమార్, కోట ధన్‌రాజ్, సైమన్, వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

వై.ఎస్.షర్మిలపై కేసు నమోదు

జోగిపేట,అక్టోబర్ 4,ప్రభాతవార్త: అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్‌ను కించపరిచేవిధంగా అనుచిత వాఖ్యలు చేసినందుకుగాను వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలపై కేసు నమోదు చేసినట్లు జోగిపేట ఎస్ఐ సామ్యానాయక్ తెలిపారు. ఇటీవల ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా జోగిపేటలో నిర్వహించిన బహిరంగసభలో వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అందో

ప్రముఖ సినీగాయకుడు పార్థసారథికి ఎస్పీబాలు పురస్కారం

రవీంద్రభారతి, అక్టోబరు 4, ప్రభాతవార్త : ప్రముఖ సినీనేపథ్య గాయకుడు నేమాని పార్థసారథికి పద్మవిభూషణ్ డా. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా కిన్నెర-బాలు పురస్కారం బహూకరించనున్నట్లు నిర్వాహకులు శ్రీడెవలపర్స్ ఎండి భోగరాజుమూర్తి విలేకరులకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన ఈ నెల 7వ తేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులు మాధవపెద్ది సురేష్, ఎస్.పి. శైలజ, కామరాజు నరేంద్రకుమార్, గౌరవ అతిథులుగా డా. జి.సూర్యప్రకాష్, భోగరాజుమూర్తి తదితరులతో కలిసి నేమాని పార్థసారథిని ఘనంగా సత్కరించి కిన్నెర-బాలు పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వివరించారు. సభకుముందు, సభానంతరం ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం వివిధ గాయనీ గాయకులతో కలిసి ఆలపించిన ఆణిముత్యాల్లాంటి సినీగీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఎస్.పి.శైలజ, ఎన్.పార్థసారథిలు బాలు సినీసంగీత విభావరిలో పాడి వినిపించనున్నట్లు ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో సినీసంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తెలిపారు. కంటోన్మెంట్, శివాజీ నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ వేంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ వై.నర్సారెడ్డి, ఈఓ సత్యమూర్తి, ధర్మకర్తలు నరేశ్, తేజ్‌పాల్, విజయ్ యాదవ్, నిత్యానంద్, రాయ్ వెంకట్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ససందర్భంగా ముప్పిడిగోపాల్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

పూజలో పాల్గొన్న ముప్పిడి గోపాల్

కేసీఆర్ జాతీయ పార్టీకి అన్ని వర్గాల వారు మద్దతివ్వాలి

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ముఖ్య మంత్రి కేసీఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అందుకు అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని ఎమ్మెల్సీ రాజేశ్వర్ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ వైఎంసీఏ హాల్‌లో నిర్వహించిన వార్షిక ప్రాంతీయ కౌన్సిల్ మావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు జయకర్ డేనియల్, రీజినల్ చైర్మన్ రెనాల్డ్ విలియమ్స్, ప్రోగ్రామ్ కార్యదర్శి లెనార్డ్ మైరిన, నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీవెన్‌సన్, ప్రతినిధులు డాక్టర్ సంపత్, కెన్నెత్ తదితరులు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీరాజేశ్వర్ రావ్

కేసీఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : తెలంగాణలో ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్‌లో మారేడ్‌పల్లి మండల పరిధిలోని 422 మంది లబ్ధిదారులకు ముంజూరైన ఆసరా పింఛన్ కార్డులను ఎమ్మెల్యే సాయన్న, మారేడ్‌పల్లి తహశీల్దార్ కె. మాధవిరెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మ ముదిరాజ్, మాజీ బోర్డు సభ్యుడు నళిని కిరణ్, పి.శ్యామ్ కుమార్, పాండు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, నివేదిత, తేజ్‌పాల్, నర్సింహ్మ యాదవ్, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

సిఎం కెసిఆర్ పెట్టబోయే కొత్తపార్టీకి సంపూర్ణ మద్దతు - తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమన్వయ కమిటీ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ పెట్టబోయే కొత్తపార్టీకి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమన్వయ కమిటీ తెలిపింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం కూడా మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్న దాఖలాలు లేవని, వెయ్యికోట్ల బడ్జెట్‌తో 90శాతం సబ్సిడీతో పథకాలు వర్తింపజేస్తూ, దళారులకు చోటు ఇవ్వకుండా ఇచిత చేప పిల్లలు, రోయ్యలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. మత్స్య సొసైటీలకు రూ.10లక్షలు అందిస్తూ, కమ్యూనిటీ భవనాలను నిర్మించారని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి మత్స్య సంపదన యోజన పథకం అన్ని కులాలకు వర్తింపజేస్తున్నారని, దీంతో మత్స్యకారులు హక్కులను కాలరాస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందుకు భిన్నమని, నేరుగా మత్స్య కారులకు మాత్రమే ప్రత్యేకంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పెట్టే నూతన పార్టీలో బిసికలు మంత్రిత్యశాఖ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంపు, బిసి కులగణన ఎజెండా పెట్టాలన్నారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు బల్ల సత్తయ్య ముదిరాజ్, బి.శ్రీనివాస్, అల్లుడు జగన్, సతీష్, రంజిత్, కనకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్

ఐపిసి జాతీయ గౌరవ అధ్యక్షుడు మారెప్ప నియామకం

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో మంత్రిగా పనిచేసిన కర్నూల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి మారెప్ప ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఐపిసి) జాతీయ గౌరవ అధ్యక్షుడిగా నియమితులైనారు. ఈ మేరకు మంగళవారం లిబర్టి వద్దగల ఐపిసి జాతీయ కార్యాలయంలో ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా మారెప్ప మాట్టాడుతూ ఐపిసి పంచ సూత్రాలకు ఆకర్షితుడినై తాను పార్టీలో చేరడం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ పంచ సూత్రాలపై విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని చెప్పారు. త్వరలో తెలుగు రాష్ట్రాలలో ప్రజా దర్శన్ యాత్ర చేపడతానని తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ మారెప్పతో ఐపిసి మరింతగా బలోపేతం అవుతుందన్న అశాభావాన్ని వ్యక్తం చేశారు.

గుండెపోటుతో హెచ్‌విఎసి టెక్నిషియిన్ మృతి

కెపిహెచ్‌బికాలనీ, అక్టోబర్ 4, ప్రభాతవార్త : హెచ్ విఏసీ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ మంజీరా మాల్‌లో చోటు చేసు కుంది. గత రాత్రి రాజు అనే వ్యక్తి యధావిధిగా విధులకు వెళ్ళిన రాజు రాత్రి 11:45 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు. బిజెపి నేత గజ్జల యోగానంద్‌కు చెందిన మంజీరా మాల్‌లో రాజు విధులు నిర్వహిస్తున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు పరిహారం కోసం అడగగా ఇది బిజేపి యోగానంద్ కార్యాలయం అంటూ, తమకు సంబంధం లేదంటూ యాజమాన్యం బెదిరించిందని ఆరోపించారు. దీంతో న్యాయం చేయాలంటూ శవంతో బంధువులు ఆందోళన చేపట్టారు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

ఆధ్యాత్మిక సేవ వ్యక్తులను ఉన్నతస్థానంలో నిలుపుతుంది - హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఆధ్యాత్మిక సేవ వ్యక్తులను ఉన్నతస్థానంలో నిలుపుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ముషీరాబాద్ వద్ద గల శృంగేరీ జ్ఞానసరస్వతి దేవాలయంలోని అమ్మవారి మండపానికి వెండి తాపడం చేయించిన వెంకట రఘును అభినందించారు. ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ వెంకట రఘు తన సంపాదనలో ఆధ్యాత్మిక సేవ, సామాజిక కార్యక్రమాలకు అందించడం అభినందనీయమన్నారు. కళా జనార్ధన మూర్తి ధర్మాధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని దాతలు సైతం సహకరిస్తున్నారన్నారు. జంట నగరాల్లో జ్ఞాన సరస్వతి దేవాలయం మరింత ప్రాముఖ్యత పొందుతుందని ఆకాంక్షించారు. ధర్మాధికారి కళా జనార్ధన్ మూర్తి, బండారు దత్తాత్రేయలకు కలిసి దాత వెంకట రఘుదంపతులను సన్మానించారు.

దాతలను సన్మానిస్తున్న దత్తాత్రేయ, కళా జనార్ధన్ మూర్తి

అర్ధరాత్రి వరకు బతుకమ్మ వేడుకలు

ఖైరతాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : రాజధాని నగరం నడిబొడ్డున ఉన్న సాగరతీరం, ఖైరతాబాద్, తదితర ప్రాంతాలలోని మహిళలు అర్ధరాత్రి దాటినా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఐమాక్స్ థియేటర్ పక్కన స్థలంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. డిజె పాటలు, దాండియా వంటివి ఎంతో ఉత్సాహంగా ఆడారు. విజేతలైన పలువురి మహిళలకు బహుమతులు అందచేశారు. అదేవిధంగా నెక్లెస్ రోడ్డు ఇందిరా గాంధీ విగ్రహం సమీపంలోని రోటరీ చౌరస్తా వద్ద ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తన తండ్రి పి.జనార్ధన్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్తీల, కాలనీలనుండి తరలివచ్చిన బతుకమ్మల మహిళలు ఎంతో ఆనందంగా ఆటలతో అందరిని మైమరిపించారు. విజేతలుగా నిలిచిన వారందరికి విజయారెడ్డి స్వయంగా మహిళలకు చీరెలు, వెండికుంకుమ భరిణిలు అందచేశారు. వేడుకల్లో పలువురు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

దసరా వేడుకలకు ప్రాంగణాలు సిద్ధం

ఖైరతాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : ఖైరతాబాద్‌లోని హనుమాన్ వ్యాయామశాల ప్రాంగణం, చింతల్ బస్తీ రాంలీలా మైదానం గ్రౌండ్ ప్రాంతంలో దసరా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహ బృందం పేర్కొంది. దసరా ఉత్సవాలు ఆనవాయితీగా ఓల్డ్ సిఐబి క్వాట్టర్స్ ప్రాంతంలో జరగనుందని కొందరు అక్కడి అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవంలో ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డి ప్రభృతులు పాల్గొనన్నారు. ప్రజలందరికి వారంతా వేదికల ద్వారా దసరా శుభాకాంక్షలు తెలపడంతో పాటు రావణ దాహనకాండ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని వారు సూచిస్తున్నారు.

6నుంచి 9వరకు జాతీయ స్థాయి పుస్తక ప్రదర్శన

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : పుస్తకప్రియులకోసం అక్టోబర్ 6నుంచి 9వరకు జాతీయ స్థాయి బుక్‌ఫెయిర్ నిర్వహిస్తునట్లు నిర్వాహకులు హర్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలోని లక్డీకపూల్ రెడ్‌హిల్స్ మారుతీగార్డెన్‌లో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖనవలా రచయిత దురోజయ్ దత్తా హాజరవుతారని తెలిపారు. ఈబుక్‌ఫెయిర్‌లో లక్షలా ది పుస్తకాలు సాహిత్యం, మతం, విద్యతోపాటు ,హిందీ, ఇంగ్లీష్ సంస్కృతంతోపాటు ఇతర భాషల్లో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు.

బండ్లగూడ, జాగిర్‌గేటెడ్ కమ్యూనటీ గిరిధార్ ఎస్స్టిటివ్ పార్క్ అపార్ట్‌మెంట్ వాసులు నవరాత్రుల సందర్భంగా దుర్గామాత వేషధారణలో మహిళలు

లిక్కర్‌మార్ట్ వద్ద తాగుబోతుల వీరంగం

నిజాంపేట్, అక్టోబర్ 4 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆధ్య లిక్కర్ మార్ట్ వద్ద మంగళవారం తాగుబోతులు దెబ్బలాడుకుంటూ పెద్ద హంగామ సృష్టించారు. లిక్కర్ మార్ట్‌కు అతి సమీపంలో పోలీస్ స్టేషన్ ఉన్నా తాగుబోతులు లెక్కచేయకుండా గొడవకు దిగారు. ఈ లిక్కర్ మార్ట్ వద్ద తరచూ గొడవలు జరుగుతుండడంతో పాదాచారులు, వాహనదారులతో పాటు తాము కూడా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఇలా తరుచూ గొడవలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి లిక్కర్ మార్ట్ వద్ద గొడవలు జరగుకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

దసరా సందర్భంగా ప్రధాని కఠినమైన ఉపవాస దీక్ష చేస్తున్నారు

సైఫాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకుని మంగవారం బషీర్‌బాగ్‌లోని శ్రీకనకదుర్గ నాగలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి దంపతులు ఘనంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆయనకు పూజారులు కలశంతో స్వాగతం పలకగా వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు దసరా శరన్నవరాత్ర మహోత్సవాలను ఘనంగా వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని బుధవారం నాడు ప్రజలు దసరా పండుగను మరింత ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లోక కళ్యాణం కోసం దేవినవరాత్ర మహోత్సవాలలో అమ్మవారి ఆశీస్సుల కోసం కఠినమైన ఉపవాసాలు ఉంటూ దీక్ష చేస్తున్నారని చెప్పారు. నవరాత్రుల్లో భక్తితో అమ్మవారిని పూజిస్తే వారి కష్టాలు దూరమవుతాయన్నారు. ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల రామచంద్రారెడ్డి, ఎన్.గౌతంరావు, కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్, కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ జిల్లా టీబి నియంత్రణ కన్వీనర్‌గా డా. బి.విజయభాస్కర్‌గౌడ్

నాంపల్లి, అక్టోబరు 4, ప్రభాతవార్త : ప్రధానమంత్రి క్షయరోగ రహిత భారతదేశ ప్రచార కార్యక్రమ అమలులో భాగంగా తెలంగాణ రాష్ట్ర క్షయరోగ నివారణ కార్యాలయ డాక్టర్లు హైదరాబాద్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్షయరోగులకు అందజే యవలసిన పోషకాహారానికి సంబంధించిన వివరాలను తెలియజేసే కార్యక్రమ నిర్వాహకుడు, ప్రముఖ కీళ్లవైద్య నిపుణుడు డా. బి.విజయభాస్కర్‌గౌడ్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు హైదరాబాద్ రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ మామిడి భీంరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన నియామకపత్రాన్ని డా. బి.విజయభాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసిద్ధ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఇల్యాజ్, వి.శ్రీనివాస్, డా. శ్రీదేవి, డా. ఎర్రంపూర్ణశాంతి, సుదర్శన్‌రెడ్డి, రాధాకృష్ణ, రియాజ్ అహ్మద్, ధర్మతేజ, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాన్ని అందజేస్తున్న భీంరెడ్డి, శ్రీదేవి

శ్రీమహాలక్ష్మి నల్లపోచమ్మ ఆలయంలో నార్త్‌జోన్ డీసీపీ పూజలు

బేగంపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నార్త్‌జోన్ డీసీపీ చందనా దీప్తి బేగంపేట మయూరి మార్గ్‌లోని శ్రీమహాలక్ష్మి నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ఛైర్మన్ గౌరవల్లి లక్ష్మణ్, వైస్‌ఛైర్మన్ గౌరవల్లి రమేష్‌లు డీసీపీ చందనా దీప్తిని సత్కరించి ప్రసాదాలను అందజేసారు. డీసీపీ ఆలయానికి వచ్చిన సమయంలో కొందరు మహిళలు ఆమెతో ఫోటోలు తీసుకోగా, చిన్నారులు డీసీపీ ఆటోగ్రాఫ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ చందనా దీప్తి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మ వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న భాస్కర్ ముల్లకల, జోసఫ్

6న హరిహరకళాభవన్‌లో 'క్రైస్తవ నాయకుల మహాసభ'

హైదరాబాద్, అక్టోబరు 4 ,ప్రభాతవార్త : తెలంగాణ క్రైస్తవ నాయకుల మహాసభను ఈనెల 6న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ కమిటీ ప్రతినిధులు భాస్కర్ ముల్లకల, శాపల జోసఫ్, బిషప్ ధన్‌రాజ్‌లు తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈమాసభల్లో సువార్త సేవా పరిచయ విస్తరణ, చర్చి నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమపథకాలు, పాస్టర్లకు జీతాలు, మతస్వేచ్ఛ హక్కులు, రాజ్యాంగ నామినేటెడ్ పదవులు, రాజ్యాధికార హక్కులు తదితర అంశాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు.

బంజారాహిల్స్‌లోని స్టార్ హోటల్‌లో భారీ చోరీ

హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త : బంజారాహిల్స్‌లోని ఓస్టార్ హోటల్‌లో భారీ చోరి జరిగింది. లక్షల విలువ చేసే బంగారు నగలు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. సెప్లెంబర్ 22న బంజరాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో ముంబైకెచెందిన అహ్మద్ బేగ్ అనే వ్యక్తి బసచేశాడు. పార్కు హయత్‌లో విఐపి మూమెంట్ కారణంగా సెప్టెంబర్ 24న సోమాజిగూడలోని పార్కు హోటల్‌లో అహ్మద్‌బేగ్ మారిపోయారు. అయితే ఆభరణాలు కనిపించడం లేదని ..పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబరు 25న ఫిర్యాదు చేశాడు. 10.36గ్రాముల డైమండ్ బ్రాస్‌లెట్, 35డైమండ్స్, 3.61గ్రాములు డైమండ్ రింగ్ ..అందులో 89 డైమండ్స్, 5.18 గ్రాముల మంగళసూత్రం, గోల్డ్ చైన్,చెవి దిద్దులు చోరీగురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా పంజాగుట్ట క్రైం పార్టీ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వాస్తవానికి పార్క్‌హయత్ హోటల్లో ఆభరణాలు చోరీకి గురయ్యాయా? లేక సోమాజిగూడలోని పార్కు హోటల్‌లో నగర చోరీ గురయ్యాయా ?అనేది తెలియ రావడం లేదు. పంజాగుట్ట క్రైం పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

మహిషాసుర మర్ధినిగా జమ్మిచెట్టు దుర్గామాత

అమ్మవారిని దర్శించుకుంటున్న కిషన్‌రెడ్డి దంపతులు

అమ్మవారికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

కంటోన్మెంట్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహేంద్రహిల్స్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, మట్‌పోర్ట్, లాల్ బజార్ పరిసర ప్రాంతాల్లో ప్రతిష్టించిన దుర్గామాత పూజల్లో శ్రీగణేష్ పౌండేషన్ ఛైర్మన్, టిఆర్ఎస్ నాయకుడు ఎన్. శ్రీగణేష్ పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ నిర్వాహకులు శ్రీ గణేష్‌ను ఘనంగా సత్కరించారు.

పూజల్లో పాల్గొన్న వకులాభరణం కృష్ణమోహన్‌రావు

యూసుఫ్‌గూడ : దుర్గామాత అమ్మవారి ఆశిస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో దీవించాలని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, శివరాజు గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళ్‌రావునగర్‌లో : వెంగళ్‌రావునగర్‌లో శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పూజించారు. మంగళవారం శ్రీ మహిషాసురమర్ధిని అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ, ఛైర్మన్ నాలం సుజాత, ధర్మకర్తల మండలి దిలీప్‌కుమార్ దీక్షితులు, మధుకర్, ప్రసాద్‌శర్మ, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జీటీఎస్ కాలనీలో : జీటీఎస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థాన దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ భవానిదేవి దసరాశరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణాధికారి జయరామయ్య, ఛైర్మన్ చిన్నరమేష్, కమిటటీ సభ్యులు సీహెచ్ శ్రీనివాస్, కృష్ణమూర్తి, నరసింహారావు, లక్ష్మీ, వెంకటేశ్వర్లు, దేవేందర్‌శర్మ పాల్గొన్నారు.

బోరబండ స్వరాజ్‌నగర్ : బోరబండ స్వరాజ్‌నగర్‌లో హరిహర క్షేత్రంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహిషాసుర మర్ధినీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.

బేగంబజార్ : దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అఫ్జల్‌గంజ్ ఆశోక్‌బజార్ లోని చారిత్రాత్మకమైన ఎల్లమ్మ దేవాలయంలో తెలంగాణ భజరంగ్‌సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పూజలు చేశారు.

పూజలో పాల్గొన్న శ్రీగణేష్ తదితరులు

అఫ్జల్‌గంజ్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకుని అశోక్‌బజార్ మహాంకాళి ఆలయం వద్ద జరిగిన మాతా జాగరణలో పూజలోగడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఛైర్మన్‌గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ముత్యాల గోవింద్‌రాజు అమ్మవారి మెమెంటోను అందచేశారు.

చాంద్రాయణగుట్ట : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని తొమ్మిదవరోజు ఉప్పుగూడ లలితాబాగ్ రాఘవేంద్రనగర్ కాలనీ జమ్మిచెట్టు దుర్గామాత దేవాలయంలో న

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి

తొగుట, అక్టోబర్ 4, ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో దోహదం చేస్తాయని పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి, సర్పంచ్ గంగను గళ్ల మల్లయ్యలు అన్నారు. మండల పరిధిలోని గుడికుందల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని యువకులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ క్రీడాల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని చాటాల్నారు. యువకులు క్రీడాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో విభీషన్‌రెడ్డి, బాలరాజు, బైరగౌడ్, చింత బైరారెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హనుమాన్లకాడి మధుసూదన్‌రెడ్డి, తోయేటి నరేష్, పాకరాజు చిన్న రాము, ప్రకాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ఘనంగా హోమం

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మల్లికార్జునస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీమహాగణపతి, గౌరీ పూజ నవగ్రహ దిక్పాలక ప్రధాన కలశ అరాధనల, శ్రీ దేవి చతుష్షష్టి ఉపచార పూజలు ఘనంగా నిర్వహించారు. అలాగే లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం, మహాపూర్ణాహుతి, కుమారి, సుహాసిని, మహామంగళ హారతి పూజలు నిర్వహించారు. మంగళ హారతి, మంత్రపుష్పం అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో అలయ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి సభ్యులు, అధికారులు అంజయ్య, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరలు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

పాములపర్తిలో వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎంపిపి పాండుగౌడ్

మర్కుక్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): దసరా సెలవుల సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్లు ఎంపిపి పాండుగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో మంగళవారం యువకులకు ఎంపిపి పాండుగౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించి ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడలతోపాటు అన్నిరంగాల్లో రాణించాల న్నారు. గెలుపొందిన జట్లకు నగదుతోపాటు బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు భేతి మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు ప్రభాకర్, జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, చిన్నబోయిన లక్ష్మణ్, శశిధర్, అజయ్ పటేల్, శ్రీకాంత్, బాలస్వామి, భానుప్రసాద్, చారి, బాలరాజు, ప్రశాంత్, రాము, కిరణ్, మదన్, కర్ణాకర్, కుమార్, శ్రీకాంత్, నాగరాజు, మహేష్, లక్ష్మణ్, నాగశేఖర్, ఎల్లం, వెంకటేష్, రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న మేకల కనకయ్యముదిరాజ్

మర్కుక్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తిలో టిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన మొదటి జట్టుకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో గెలిచిన జట్టుకు రూ.2వేలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని, ఆసక్తిగల గ్రామీణ క్రీడాకారులకు ఆర్థికంగా సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు ప్రభాకర్, రవి, శేఖర్, రాజు, ఎల్లం, మహేష్, రాంచంద్రం, స్వామి, శ్రీకాంత్, కృష్ణ, ప్రభు, సందీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా

ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి అక్టోబర్ 4, ప్రభాతవార్త : విజయదశమి పురస్కరించుకొని మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండల పరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని ఆయన మాట్లాడారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు చింత సంతోష్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేత

బెజ్జంకి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గంగాధర నిఖల, వనపర్తి విజయ్, గొంటి వర్షిత, తిపిరిచెట్టి ఐశ్వర్యలకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాలచారీ, సర్పంచ్ రాగుల మొండయ్య, ఉపాధ్యాయులు పరకాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి మచ్చ సత్తయ్య, ఉపాధ్యక్షులు సత్తయ్య, కోశాధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్ఐ ఆవుల తిరుపతి

బెజ్జంకి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : ప్రజలు దసరా పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దసరా పండుగను ఉదయం సమయంలోనే నిర్వహించుకోవాలన్నారు. బహిరంగంగా మద్యం సేవించినా, వాహనాలను వేగంగా నడిపిన, గొడవలకు దిగితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటమన్నారు. అలాగే మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

మర్కుక్‌లో ఘనంగా చండీహోమం

మర్కుక్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): దేవిశరన్నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రంలోగల శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మంగళవారం శ్రీచాముండేశ్వరి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులతో కలిసి మహా చండీహోమం నిర్వహించగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరంగనాయకస్వామి దేవాలయ పునరుద్ధరణకై జెడ్‌పిటిసి నిధుల నుండి రూ.5 లక్షలు, ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.2 లక్షలు విడుదల చేస్తూ ప్రొసీడింగ్ కాపీని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. హాజరైన అతిథులకు ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మర్కుక్ మండల ప్రజలు ఎంతో అదృష్టవంతులని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇక్కడ ఉండడం రాష్ట్రానికే మర్కుక్ ఆదర్శంగా అభివృద్ధి చెందిందని కొనియాడారు. దైవభక్తి ఎంతో అవసరమని మర్కుక్ ప్రజలు కులాలకు అతీతంగా దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మర్కుక్ నుండే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన విధంగానే రాబోయే రోజుల్లో దేశంలో ప్రధానమంత్రి కైవసం చేసుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అక్కడ అమలవుతాయని, ఇందుకు ఇరు రాష్ట్రాల ముఖ్య నేతలు కెసిఆర్‌ను కేంద్రానికి రావాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, గజ్వేల్ ఎసిపి రమేష్, రాష్ట్ర రైతుబందు సభ్యుడు దేవి రవీందర్, గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, రైతుబందు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, టిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, దామరకుంట సర్పంచ్ గాయత్రిబాల్ నర్సయ్య, ఎస్ఐ హరీష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సుధాకర్‌రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గసభ్యులు, రంగనాయకస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



రూ.7 లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

తునికిబొల్లారంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

ములుగు, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో ఉపవాసం ఉంటూ ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామ యువకులు మాలధారణ వేసుకొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నూతనంగా పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించి వైభవంగా విగ్రహ ప్రతిష్ట చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో ముదిరాజ్‌లు, గ్రామస్తులు కలిసి దేవాలయం వద్ద చండీ హోమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పావనిజగదీశ్వర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, మండల తెరాస కార్యదర్శి బాబుగౌడ్‌లు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటిసారిగా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవికృపతో గ్రామస్తులు, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరినట్లు వారు తెలిపారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం అమ్మవారి నవరాత్రులు నిర్వహించి చండీహోమం, పుష్పార్చన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవినవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి తమవంతు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుల్లబోయిన అశోక్‌ముదిరాజ్, నీల నర్సింలు, చెలుకల రాజుముదిరాజ్, నీల కృష్ణముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవ నామస్మరణ చేసుకోవాలి

మాధవానంద సరస్వతి స్వామి

కౌడిపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ దైవనామస్మరణ చేసుకోవాలని రంగంపేట పీఠాధిపతి మాధవానందన సరస్వతీస్వామి పేర్కొన్నారు. మంగళవారం కౌడిపల్లి గ్రామ శివారులో గౌడన్నల ఆధ్వర్యంలో శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవా లను తిలకించడానికి ఆయన విచ్చేశారు. ముందుగా ఆలయంలో ఒబలాషి జితేందర్‌గౌడ్, రజనీ కూతురు నందిక మాధవానంద స్వామి ముందు భరత నాట్య ప్రదర్శన చేసి, స్వామి వారి మనస్సును గెల్చుకుంది. స్వామి వారు నందికను శాలువాతో సన్మానించారు. అనంతరం దేవి శరన్నవరాత్రి చివరి రోజైన మంగళవారం శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని మహిషాసుర మర్ధిని అవతారంలో అలంకరించగా, మాధవానంద స్వామి పూజలు నిర్వహించి, మంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.కార్యక్రమంలో పురోహితులు రాజేశ్వర్‌శర్మ, సృజన్‌శర్మ, సుమన్‌శర్మల దంపతులు, కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడు, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చంద్రం దుర్గాగౌడ్, గౌడన్నలు పోన్నం బాలాగౌడు, రమేష్‌గౌడ్, రామకిష్టాగౌడ్, పుండరీకం గౌడ్, ఎస్సై శివ ప్రసాద్‌రెడ్డి, ఎఎస్సై శ్రీనివాస్, మోతీలాల్ గౌడ్, చంద్రం పోతాగౌడ్, చంద్రం వెంకట్ గౌడ్, భవానీ మాలధారణలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధినిగా దుర్గాభవాని మాత

పావన్నపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త: వనదుర్గా భవాని మాత సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గా మాతను పట్టువస్త్రాలతో మహి షాసుమర్ధిని దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. గోకుల్‌షెడ్‌లో ఉత్సవ విగ్రహానికి సిద్ధి రాత్రిగా అలంక రించి గణపతి పూజతో పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు సోములు కుటుంబ సభ్యులతో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు రాజరాజేశ్వరి దేవిగా దర్శనం...

దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవరోజైన బుధవారం దశిమిని పురష్కరించుకుని అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా అలంకరించి పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తయ్యాక అమ్మవారిని మంజీరా నదిలో నిమజ్జనం చేయనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఇఒ సార శ్రీనివాస్ వివరించారు.

గెలుపొందిన విజేతలకు షిల్డ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

యబన్నగారి ఆగంరెడ్డిది రజాకర్లతో పోరాడిన చరిత్ర ఉంది : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త: యబన్నగారి ఆంగంరెడ్డిది రజాకర్లతో పోరాడిన చరిత్ర ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, యూత్ ఐకాన్ యబన్నగారి రవితేజరెడ్డి అన్నారు. కొల్చారం మండల పైతర గ్రామంలో స్వర్గీయ యబన్నగారి ఆగంరెడ్డి, చంద్రమ్మ జ్ఞాపకార్థం పిపిఎల్ క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించారు. కబడీ ఫైనల్‌ను మదన్‌రెడ్డి టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు. అంతకంటే ముందు మదన్‌రెడ్డి కరచాలనం చేసి క్రీడాకారులను పరిచడం చేసుకున్నారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి, రవితేజరెడ్డి మాట్లాడుతూ ఆగంరెడ్డి సేవలు మరవలేనివన్నారు. ఆగంరెడ్డి మునిమనువడు రవితేజరెడ్డి ఆయన జ్ఞాపకార్థం క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వెల్మకన్నే సంతోష ఎల్లేషం, ఎంపీటీసీ ఆరుట్ల ఎల్లయ్య, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, కొల్చారం మండల టీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సంతోష్ రావు, గజిని వెంకట్ గౌడ్, నియోజకవర్గ నాయకులు నర్సాపూర్ పైడి శ్రీధర్ గుప్తా, కౌడిపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చిలుముల వెంకట్‌రెడ్డి, రవితేజరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భాను ప్రకాష్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, యువకులు, గ్రామప్రజలు తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తున్న సంతోష్‌రావు

కొల్చారం, అక్టోబర్ 4, ప్రభాతవార్త: క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని టీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సంతోష్‌రావు, ముత్యంగారి సంతోష్, గజిని వెంకట్‌గౌడ్ పేర్కొన్నారు. కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో ఘనపూర్ ప్రీమియం లిగ్ సీజన్-2ను నిర్వహించారు. టోర్నమెంటనస్పాన్సర్లుగా బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జ్ రఘువీరారెడ్డి, కొనపూర్ సంతోషిరావు, గజిని వెంకట్‌గౌడ్, ముతక్యంగారి సంతోష్‌లు ఉన్నారు. మొత్తం టోర్నమెంట్‌లో 8 జట్టులు పాల్గొన్నాయి. ఫైనల్‌కు మనం 11, వివేకానంద జట్టులు చేరి హోరా హోరిగా తలపడ్డాయి. విన్నర్‌కు 30 వేలు, రన్నరప్‌కు 20వేల నగదుతోపాటు షీల్డ్ కప్పులను క్రీడాకరులకు అందజేశారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మాతృ యదాకర్ గౌడ్, నరేందర్‌రెడ్డి, సోమ నర్సింలు, రంగారెడ్డి, రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో తుఫాన్ వాహనం అపహరణ

రామాయంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

రామాయంపేట పట్టణంలో తుఫాన్ వాహనం అపహరించిన సంఘటన చోటుచేసుకున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. పట్టణానికి చెందిన మహమ్మద్ రజాక్ రోజు మాదిరిగానే సోమవారం నాడు రాత్రి 10 గంటల సమయంలో తన తుఫాన్ వాహనం నం. టీఎస్ 05 యుఎ 5907 గల దానిని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పార్క్ చేసి తన ఇంటికి వెళ్లి, తిరిగి మంగళవారం నాడు ఉదయం చూడగా తన వాహనం కనిపించలేదని, రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనాన్ని దొంగతనంగా ఎత్తుకెళ్లినారని, అట్టి తుఫాన్ వాహనం విలువ రూ.8 లక్షలు ఉంటుందని రజాక్ తమ్ముడు అయిన ముంతాజ్ ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గాంధీజీని అవమానిస్తే దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

ఆర్యవైశ్య సంఘం ప్రతినిధుల డిమాండ్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త : అహింసకు మారుపేరైన గాంధీని రాక్షసుడి అవతారంగా మార్చడం సరికాదని కలకత్తాలో ఇటీవల గాంధీపై జరిగినవైఖరిని సిద్దిపేట అర్యవైశ్య సంఘం ప్రతినిధులు గంప శ్రీనివాస్, గ ంప రాంచందర్ రావు, ఐతా రత్నాకర్, పోశెట్టి శ్రీకాంత్, బచ్చు శ్రీకాంత్‌లు మంగళవారం తీవ్రంగా ఖండించారు. కలకత్తాలో గాంధీజీకి జరిగిన అవమానానికి నిరసనగా జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల గాంధీ విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి వారు మాట్లాడారు. గాంధీ రాజ్యంలో గాడ్సేలకు చోటులేదని హెచ్చరించారు. గాంధీపై వ్యతిరేక వైఖరితో గాడ్సేను పూజించే సంస్థలు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీని అవమానించే గాడ్సేకు అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్న సంఘ వ్యతిరేక శక్తుల పట్ల అందరం అప్రమత్తంగా ఉండమన్నారు. ప్రపంచానికి శాంతి, అహింస మార్గం చూపిన మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. గాంధీజీ ఓ కులానికి, వర్గానికి, మతానికి చెందిన వ్యక్తి కాదని భారత జాతిపిత గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీని అవమానిస్తే దేశంలో ప్రతి పౌరుడికి అవమానం జరిగినట్లేనని తెలిపారు. గాంధీజీని అవమాన పర్చిన వారిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం దేశ ద్రోహం కింద కేసు నమోదు చేయాలన్నారు. రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, కౌన్సిలర్ తాడూరి సాయి ఈశ్వర్‌గౌడ్ ఆర్యవైశ్య ప్రతినిధులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సోమ శ్రీకాంత్, జూలూరి నటరాజ్, అమర్‌పల్లి భాస్కర్, గాంధీ చౌక్ వ్యాపార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నినదిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చేర్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త : చేర్యాల పట్టణానికి చెందిన సాంబారు స్వరూపకు మంజూరైన రూ.27 వేల సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్ కుమార్‌గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిందన్నారు. అలాగే మద్దూరు, దూళ్‌మిట్ట మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు. కార్యక్రమంలో పచ్చిమడ్ల సాయికిరణ్‌గౌడ్, ఉదయ్‌కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

మాట్లాడుతున్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 4, ప్రభాతవార్త : అభివృద్ధి, సంక్షేమం, శాంతి సామరస్య భారతే లక్ష్యంగా సిఎం కెసిఆర్ జాతీయ పార్టీని స్థాపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తున్న సందర్భంగా మద్దతు అందిద్దామని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. దసరా పర్వదినం సందర్భంగా మధ్యాహ్నం సిఎం కెసిఆర్ జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మం త్రి హరీష్‌రావు, ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు ఈనెల 5న మధ్యాహ్నం 1గంటకు తొగుటలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు కంకణాల నర్సింలు, పులి గారి శివయ్య, ఈదుగాళ్ల పర్శరాములు, స్వామిగౌడ్, పిట్ల వెంకటేష్, పాత్కుల బాలయ్య, నాగయ్య, కనకరాజు, రాంబాబు, శేఖర్, గణేష్, యాదగిరి పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

వెంకట్రావ్‌పేట దుర్గామాత కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, రైతుబంధు అధ్యక్షుడు బండారు స్వామిగౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పంది కనకయ్య సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహాత్మాగాంధీని అవమానపర్చినవారిపై చర్యలు తీసుకోవాలి : వంటేరు ప్రతాప్‌రెడ్డి

మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): జాతిపిత మహాత్మగాంధీని కలకత్తాలో నవరాత్రి వేడుకల్లో భాగంగా హిందూ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం చేతిలో మహాత్మగాంధీని మహిషాసుర స్థానంలో పెట్టి మనోభావాలు దెబ్బతినేవిధంగా పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి నాచారం ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మగాంధీని అవమానపర్చడం సరైందికాదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మగాంధీ అన్నారు.గాంధీని మహిషాసురునివద్ద పెట్టి అవమానపర్చినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మళ్లీ ఇలాంటివి పునరావృతమైతే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ మహాత్మగాంధీ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని, దేశ రాజకీయాల్లో సైతం దశదిశ తీసుకువచ్చేవిధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, తోట బిక్షపతి, భద్రయ్య, దొంతుల సత్యనారాయణ, ప్రవీణ్, సంపత్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మహేందర్, అహ్మద్, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త):మండ

మాట్లాడుతున్న ఎమ్మెలేనఎం.భూపాల్‌రెడ్డి

దేవుని దృష్టిలో అందరూ సమానులే: ఎమ్మెల్యే

నారాయణఖేడ్, అక్టోబర్ 4 ప్రభాతవార్త: దేవుని దృష్టిలో అందరూ సమానులేనని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నచర్చిని ఆయన ప్రారంభించారు. ఈ సంసదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక రక్షకుడని దేవుని దృష్టిలో అందరూ సమానులే నన్నారు. అనంతరం చర్చి ప్రారంభోత్సవం సందర్భంగా క్రైస్తవ సంఘ నాయకులు ఉదయం నుంచి ఆరాధన భజన కీర్తనలు చేశారు. ఎమ్మెల్యేకు ఫాస్టర్ బాబురావు, సంఘ నాయకులు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సంఘ నాయకులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

మనూర్‌లో వాలీబాల్ టోర్నీ ప్రారంభం

మనూర్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రలో వాలీబాల్ టౌర్నమెంట్‌ను ఎంపిటిసి సభ్యులు తుల్జమ్మ సిద్దారెడ్డి ప్రారంభించారు. గ్రామ స్థాయి వాలీబాల్ టౌర్నమెంట్‌లో గ్రామక్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని పోటీలో తలపడ్డారు. కార్యక్రమంలో నిర్వాహకులు, నాయకులు, గ్రామ స్థులు నర్సింలు,మారుతి, విఠల్, నారాయణ, రాములు, సంగన్న, సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధనిగా దర్శనం

కేతకి ఆలయంలో మహిషాసుర మర్ధనిగా అమ్మవారు

సంగారెడ్డి, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభంవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని నిత్యం ఓ రంగు పట్టు వస్త్రాలతో అమ్మవారికి నిత్యం ఓ రూపంలో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెరూన్ రంగు పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుంచి భక్తులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు దైవదర్శనానికి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇఓ యు శశిదర్ సిబ్బందితో కలిసి తగు చర్యలు తీసుకున్నారు.

బొంతపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రారంభం

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 4, ప్రభాతవార్త: సమిష్టి సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను మంగళవారం సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశ్రామిక రంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పుల మూలంగా పెద్ద ఎత్తున నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి గ్రాన్యూల్స్ పరిశ్రమ సహకారం అందించడం అభినందనీయమన్నారు. గ్రామ అవసరాల కోసం అంబులెన్స్ అందించాలని పరిశ్రమ యాజమన్యాన్ని ఎమ్మెల్యే కోరగా, అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ చైర్మన్ చిగురుపాటి కృష్ణ ప్రసాద్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చిగురుపాటి ఉమాదేవి, ఎంపీపీ ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్‌గౌడ్, గ్రామ సర్పంచ్ నవీనశ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రాయికోడ్, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ముత్యాల వాడలో కొలువున్న ముమ్మాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతూన్నయి. అమ్మవారిని రోజుకో రూపంలో పట్టు వస్త్రాలతో అలంకిరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన మంగళవారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆలయానికి చేరకుని అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు అర్చకులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు శాలువాతో సత్కరించి తీర్జ ప్రసాదాలు అందచేశారు.

విఆర్ఏలకు నిత్యావసర సరుకుల పంపిణీ

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 4, ప్రభాతవార్త: 72 రోజులుగా నిరవధిక దీక్షలో ఉన్న విఆర్ఏలపై తహసీల్దార్ మానవత్వాన్ని కురిపించారు. దసరా పర్వదినం రోజున విఆర్ఏల కుటుంబాల సభ్యులు పస్తులుండరాదన్న సదుద్దేశంతో తహసీల్దార్ స్వామి దీక్షలో ఉన్న విఆర్ఏలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. సంగారెడ్డిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు దీక్షలో ఉన్న మండలంలోని ఆయా గ్రామాల్లో 60మంది విఆర్ఏలకు తహసీల్దార్ బియ్యం, నిత్యావసర సరుకలు అందించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. తమ కుటుంబాలు పండగ పూట పస్తులుండరాన్న ఉద్వేశంలో తహసీల్దార్ బియ్యం, సరుకులు పంపిణి చేయడం పట్ల విఆర్ఏలు, వారి కుటుంబాల సభ్యలు, విఆర్ఏల జెఎసి నాయకులు అధికారి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సదత్ అలీ, ఆర్ఐలు ప్రవీణ్‌రెడ్డి, రోహిత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఏలకు కేవిపిఎస్ సంఘీభావం

నాగల్‌గిద్ద, అక్టోబరు 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని తహసీల్దార్ కార్యాలయం మందు విఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిభిరానికి మంగళవారం కేవిపిఎస్ నాయకులు చేరుకుని సంఘీబావం ప్రకటించారు. శిబిరానికి కేవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు గణపతి చేరుకుని విఆర్ఏలకు మద్దతు ప్రకటించి ప్రసంగించారు. రెండు నెలలుగా విఆర్ఏలు తమ డిమాండ్ సాదన కోసం సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి పట్టక పోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విఆర్ఏల సమస్యలను పరిష్కరించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బోనం సమర్పణతో...ముగిసిన దుర్గా భవాని దేవినవరాత్రి ఉత్సవాలు

ఆమనగల్లు, అక్టోబర్04, ప్రభాతవార్త: దసర నవరాత్రి ఉత్సవాలు పురష్కరించుకుని ఏర్పాటు చేసిన దుర్గా భవాని దేవి నవరాత్రి ఉత్సవాలు మంగళవారం అట్టహాసంగా ముగిసాయి. చివరిరోజు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని సాయినగర్ కాలనీలో భారీ ఏర్పాట్లతో అమ్మవారిని ప్రతిష్టించి దేవినవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మామిడిశెట్టి ప్రవీణ్ అధ్యక్షతన ఉత్సవ కమిటీ దుర్గాభవాని దేవినవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. కాగా చివరిరోజు ఉదయం అమ్మవారి భక్తుడు నాగిళ్ళ వెంకటేశ్ డప్పువాయిద్యాలు, భక్తుల కోలాహలం మధ్య భారీ బోనంతో పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ప్రముఖ జానగాయకుడు జంగిరెడ్డి నేతృత్వంలో జానపద కచేరి నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. తొమ్మిదిరోజుల పాటు నిత్యపూజలు అందుకున్న అమ్మవారిని దసర పండగ రోజు భక్తుల సమక్షంలో భారీ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో హిందూ శ్రీశైలం, మన్న మురళీధర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, ముక్కెరి మధు, పాతకోట శివ, అనిల్, నిఖిల్, సాంబ తదితరులు ఉన్నారు.

పూనకంతో నెత్తిన బోనంకుండతో అమ్మవారి భక్తుడు నాగిళ్ళ వెంకటేశ్

ఘట్‌కేసర్ కేశవనగర్‌లో ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

-ఆక్రమణదారులకు ఏసీ సహకరిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు
-గుడి స్థలం నుంచి రోడ్డు వేసినా చర్యలు శూన్యం: కౌన్సిలర్

ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కేశవనగర్ వెంచర్‌లో దేవాలయ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కౌన్సిలర్ నర్సింగ్‌రావు ఫిర్యాదు చేసి ఆలయ స్థలం ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సర్వేనంబర్లు 89 నుంచి 95 వరకు ఉన్న భూముల్లో కేశవనగర్ పేరుతో 59 ఎకరాల్లో వెంచర్ చేయగా దేవాలయం కోసం స్థలం 2వేల గజాల స్థలం కేటాయించారని తెలిపారు. ఈప్రార్దణమందిరంకు చెందిన భూమి నుంచి రాంపల్లి దాయర పరిధిలోని మోడీ షెల్టర్స్ నిర్మాణ సంస్థ గోల్డెన్‌కౌంటీ వెంచర్‌కు అక్రమంగా సిసి రోడ్డు వేసి గుడి స్థలాన్ని కబ్జా చేసిందని దీనిపై పలుసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఆక్రమణదారుల నుంచి ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. గుడి స్థలాన్ని మోడీ షెల్టర్ సంస్థ 45 అడుగుల రోడ్డుగా చూపించి హెచ్ఎండిఏ అధికారులను తప్పుదోవపట్టించి అనుమతి తెచ్చుకుందని పేర్కొన్నారు. ఈస్థలం ఆక్రమణపై మేడ్చల్ జిల్లా సాంకేతిక సంస్థల అదనపు కలెక్టర్‌కు సమాచారం ఇవ్వగా తాము స్థలాన్ని రక్షించలేమని హెచ్ఎండిఏ అధికారులకు ఫిర్యాదు చేస్తే కాపాడుతారని ఉచిత సలహా ఇచ్చారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాలను కాపాడాల్సిన అధికారులు ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి కబ్జాకు గురైన ఆలయ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకో వాలని కౌన్సిలర్ నర్సింగ్‌రావు కోరారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

బొంరాస్‌పేట్ మండలంలో

బొంరాస్‌పేట్,అక్టోబర్4,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం బోట్లోనితాండ గ్రామపంచాయతీలో భవానిమాత దేవాలయం అవరణలో బతుకమ్మ పండుగను మంగళవారం నాడు మహిళాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం బతుకమ్మ పండుగ,బతుకమ్మ పండుగకు ప్రపంచఖ్యాతి లభించడంచాలా సంతోషకరం అన్నారు.తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతిబింబం అని ప్రకృతిలో లభించే వివిధ రకలైన పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి మధ్యలో పసుపుతో తయారుచేసిన గౌరమ్మ ప్రతిమను ప్రతిష్టించి పండుగ చేసుకునే పూలనే పూజించే గోప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.సిఎం కేసిఆర్ మహిళాలకు బతుకమ్మ పండుగ కానుకగా చీరాలను అందించి బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నరని అన్నారు.మహిళాలు,చిన్నారులు ఆటపాటలతో సమీపచెరువులో వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయం పూజారి రవినాయక్,మాజీ ఎంపిటీసి మోతీబాయి,టీఆర్ఎస్ పార్టీ నాయకులు నేహ్రూనాయక్,దేశ్యానాయక్,లాల్య,హన్మంతు,కిషన్,సంతోష్,బాలు,రమేష్,రాజు ,మహిళాలు,చిన్నారులు,గ్రామప్రజలు పాల్గోన్నారు.

బషీరాబాద్ మండలంలో

బషీరాబాద్,అక్టోబర్ 04,ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతికగా నిలుస్తుందని నీళ్ళపల్లి సర్పంచ్ సువర్ణ ముకుందు తెలిపారు.సోమవారం సాయంత్రం నీళ్ళపల్లి గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ పండగలో మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకున్నారు.

బతుకమ్మ అడుతున్న మహిళాలు.

నీళ్ళపల్లి గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్,మహిళలు,గ్రామస్తులు

స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డుపై మంత్రి కేటీఆర్ అభినందన

-రూ.2 కోట్లు ప్రోత్సాహక నిధులు

ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్‌ను సన్మానిస్తున్న మంత్రి కేటీఆర్

ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి రెండోసారి కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డు రావడం పట్ల రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కెటి.రామారావు చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వసంతలను అభినందించారు. హైదరాబాద్‌లో మంగళవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులు పొందిన పురపాలికల చైర్‌పర్సన్లు, కమీషనర్‌లను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీకి ప్రోత్సాహక నిధుల కింద పారిశుద్య నిర్వహణకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో పట్టణంలో చేపట్టిన పరిశుభ్రత పనులు, పారిశుద్య కార్మికుల కృషి ఫలితంగా మున్సిపాలిటీకి స్వచ్ఛత అవార్డు లభించిందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సత్కారం పొంది ప్రశంసాపత్ర ం అందుకున్నారు. ఈకార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్దిశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అర్వింద్‌కుమార్, సీడీఎంఏ సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్వచ్ఛసర్వేక్షణ్ ఇంచార్జ్ యోగేశ్ పాల్గొన్నారు.

సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవం

ఫకీర్‌టెక్యాలో ఆలయ వార్షికోత్సవ పూజలో పాల్గొన్న నాయకులు, తండావాసులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యాలో శ్రీజగదాంబదేవి సహిత శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి అభిషేకం, కలశపూజ, గణపతి హోమం, భోగ్ బండార్ కార్యక్రమం భక్తి, శ్రద్దలతో జరిగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు, తండావాసులు విచ్చేసి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, తండానాయక్ మాలోత్ రాజునాయక్, కోఆప్షన్‌సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు జయందర్‌నాయక్, వడిత్య చాందీనాయక్, రమావత్ రాణి, వడ్డ్య శ్రీనునాయక్, ఆలయ పూజారి రమావత్ అమర్‌సింగ్, నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్, చందర్ సింగ్, సంతోష్‌నాయక్, ధన్‌సింగ్‌నాయక్, మహేందర్‌నాయక్, సురేశ్‌నాయక్, అనిల్, శివరాజ్, రామునాయక్, చిట్టిబాబు, జ్ఞానేందర్, మల్లికార్జున్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మంగళవారం ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆయనతో పాటు నిర్వహకులు కృష్ణ, హరిశ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. (ఘట్‌కేసర్ రూరల్,

చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఇబ్రహీంపట్నం, అక్టొబర్ 04, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది.సిఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం తేలియాడుతున్నట్లు స్థానికులు గుర్తించి 100కు డయల్ చేసి సమాచారం ఇచ్చారన్నారు. మృతుడు సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉంటాడని తెలిపారు.మృతదేహం కుల్లిన స్థితిలో ఉందని మృతదేహానికి మెరున్ కలర్ అండర్ వేయర్ ఉన్నట్లు గుర్తించామన్నారు.మృతదేహాన్ని ఉస్మానియ ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

పింఛన్లు పంపిణీల్లో అధికారులు నిర్లక్ష్యం

-వృద్ధులపై దయ చూపించండి సారు : శ్రీనివాస్ రెడ్డి

నాగారం అక్టోబర్4,ప్రభాతవార్త : నాగారం మున్సిపాలిటీలో ఆసరా పింఛన్లు తీసుకోవడానికి వృద్ధులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలోని గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పించన్ల పంపిణీ కార్యక్రమంలో సరైన ఏర్పాట్లు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారని నాగారం మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇప్పటికైనా వృద్ధులు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సంబంధిత అధికారులు పింఛన్ల పంపిణీ ఏర్పాట్లు చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

లబ్ధిదారులకు నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ

-తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

.సింగాయిపల్లిలో లబ్ధిదారులకు ఆసరా నూతన ఫెంఛన్లను తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పంపిణీ చేసిన దృశ్యం,పాల్గొన్న కౌన్సిలర్ సురేశ్, తదితరులు

శామీర్‌పేట, అక్టోబరు 4, ప్రభాతవార్త

కొత్తగా మంజూరైన ఆసరా ఫింఛన్ల లబ్దిదారులకు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పింఛన్లను పంపిణీ చేశారు. మంగళవారం శామీంపేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని సింగాయిపల్లి 8వ వార్డులో కొత్తగ మంజూరు పొందిన ఆసరా ఫింఛన్‌దారులకు ఫింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగ ఆసరా ఫింఛన్లు మంజూరు చేసి లబ్దిదారులకు అందజేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కె.సురేశ్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె.రాజు, నాయకులు నర్సింగ్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున ట్రాఫిక్ బతుకమ్మ

రామాయంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త: మంగళవారం సాయంత్రం రామాయంపేట పట్టణంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పట్టణానికి చెందిన ఎర్రం బతుకమ్మ వేడుకల్లో పట్టణానికి చెందిన ఎర్రం అవంతి నాగరాజు ప్రత్యేకంగా తయారుచేసి ట్రాఫిక్ రూల్స్ బతుకమ్మ అందరినీ ఎంతగానే ఆకట్టుకుంది. ప్రతి సంవత్సరం జరిగే సద్దుల బతుకమ్మ పండుగ రోజున మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సాగనంపుతారు. ఈసారి కూడా మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగ చేసుకున్నారు. అందులో భాగంగానే అవంతి ప్రతి సంవత్సరం ఒక వెరైటీ బతుకమ్మను తయారు చేస్తారు. ఈ సంవత్సరం ట్రాఫిక్ రూల్స్‌ను ప్రజలు పాటించాలని, ట్రాఫిక్‌పై అవగాహన కల్పించడం కోసం ఆమె ఏకంగా ట్రాఫిక్ రూల్స్ బతుకమ్మను కష్టపడి తయరుచేయడం అభినందనీయం. బతుకమ్మను పూలతో అలంకరించి, అమ్మవారి విగ్రహం పైన నాగ దేవత పడిగలు కల్పించే విధంగా అవంతి తయారు చేశారు. ట్రాఫిక్ రూల్స్ బతుకమ్మను తయారు చేయడానికి రెండు గంటల సమయం పట్టిందని ఆమె తెలిపారు.

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

మర్కుక్, అక్టోబర్ 4 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన నిరుపేద అయిన జుట్టు లచ్చవ్వ కుటుంబానికి ఎంపిపి పాండుగౌడ్ సొంత ఖర్చులతో మంగళవారం నిత్యావసర సరుకులను పం పిణీ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు ప్రభాకర్, దుర్గాప్రసాద్, సుధాకర్, బోయిని లక్ష్మణ్, మేకల శ్రీనివాస్, అజయ్ పటేల్, సంపత్ రెడ్డి, జుట్టు స్వామి, శ్రీకాంత్, మధన్, కిరణ్ పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బందికి కొత్త బట్టలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ కార్యాలయంలో దసరా సందర్భంగా మంగళవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి కొత్త బట్టలతో పాటు శానిటేషన్ కిట్‌లను మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ అర్ర సురేశ్‌లు సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని ఆకాక్షించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ సురేశ్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, మేనేజర్ నర్సింహులు, ఏఈ. నరేశ్, టీఆర్ఎస్ నాయకులు అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, నర్రి కాశయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీని అసురుడిగా చిత్రీకరించడం అవమానకరం

- వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్

గాంధీ చిత్రపటానికి పూజలు నిర్వహించిన ఫెడరేషన్ సభ్యులు.

తాండూరు, అక్టోబరు 4, ప్రభాతవార్త : దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కలకత్తా ప్రాంతంలో ఏర్పాటు చేసిన మంటపంలో గాంధీజీ చిత్రాన్ని అసురుడిగా చిత్రీకరించడం తీవ్ర అవమానకరమని వైశ్య ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రొంపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో గాంధీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కలకత్తా ప్రాంతంలో ఏర్పాటు చేసిన మంటపంలో భారత స్వాతంత్ర పితామహుడు గాంధీజీని అసురుడిగా చిత్రీకరించి అవమానించడం గాంధీ వాదులకే గాక, ఆర్యవైశ్యులను, భారత జాతీయ వాదులను కూడ అవమానిపరిచినట్లే అని అన్నారు. ఆర్యవైశ్యులు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని గాంధీ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహాత్ముడిని అవమానపరిచే విధంగా వ్యవహరించిన వారిపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెడరేష